# ఉపోద్ఘాతము

## (1, 2 రాజులు)

సొలొమోను పరిపాలన అనంతరం యూదా ఇశ్రాయేలుపై రాజ్యపాలన చేసిన ముప్పైతొమ్మిది మంది రాజులు 1, 2 రాజుల గ్రంథములలో పేర్కొనబడినారు. 1, 2 రాజుల గ్రంథములలో ఉన్న ఈ రాజులను గూర్చి ధ్యానించుటలో మన గురి, దేవుని ప్రజల చరిత్రను తెలుసుకొనుట మాత్రమే కాదుగాని, వారి జీవితాలనుండి పాఠాలను చదువుతూ నేటి చదువరి తన జీవితములో అన్వయించుకొనుటకు ధ్యానించబడుచున్నవి. బైబిలులో ఏ పుస్తకం మీదైన వరుస పాఠాల ప్రారంభములో, పుస్తకమును గూర్చి మరియు ఆ పుస్తకములో తెలియజేయబడిన కాల చరిత్రను గూర్చి – ప్రారంభ సత్యాలను విచారించుట సహాయకరముగా ఉంటుంది. కాబట్టి, ఈ వరుసను మనం 1, 2 రాజుల ఉపోద్ఘాతము ద్వారా మరియు హెబ్రీ రాజుల అవలోకన ద్వారా ప్రారంభిద్దాము.

### పేరు, తరగతి క్రమము, మరియు ఇతర పుస్తకాలతో ఉన్న సంబంధం

మూలములో, హెబ్రీలో, 1, 2 రాజులు "రాజులు" అనే పేరుతో ఒక గ్రంథంగానే ఉండేవి. రెండు పుస్తకాలుగా విభజించుట మొదటి సెప్టాజెంట్ (LXX) గ్రంథములో[1] పరిచయం చేయబడింది, ఎందుకంటే, గ్రీకు పుస్తకము అచ్చులతో వ్రాయబడటం వలన హెబ్రీ కంటే గ్రీకుకు ఎక్కువ స్థలం అవసరమైనది. సెప్టుజెంట్ తర్జుమాదారులు మొదట, రెండవ సమూయేలు గ్రంథములును "మొదటి, రెండవ రాజ్యముల గ్రంథములు" అని పిలిచారు, మొదటి, రెండవ రాజులు గ్రంథాలు "మూడవ, నాల్గవ రాజ్యముల గ్రంథములు" అని పిలువబడ్డాయి. ఉల్గేట్ గ్రంథంలో "రాజ్యములు" నుండి "రాజులుగా" మార్పు చేయటం జరిగింది (ఉల్గేట్ లాటిన్ తర్జుమా, ఇల్లిరియన్ మరియు అపాలిజిస్ట్ జెరోమ్ (సుమారు క్రీ.శ. 400 పనిపై ఆధారపడి ఉంటుంది). తరువాత వచ్చిన బైబిలు ప్రతులు, "1, 2 సమూయేలు అని," "1, 2 రాజులు అని" ఆ పుస్తకాలుకు పేర్లు పెట్టినవి. 1, 2 దినవృత్తాంతములతో కలిపి ఈ నాలుగు పుస్తకాలు, ఇశ్రాయేలీయుల రాజ్యములు, రాజుల చరిత్ర కలిగియున్నవి.

ఇంగ్లీషు పాతనిబంధనలో ఈ పుస్తకాలు చరిత్ర పుస్తకాలుగా వర్గీకరింపబడినవి. హెబ్రీ లేఖనాలలో రాజుల గ్రంథము "ప్రవక్తల"లో ఉపభాగముగా "మొదటి ప్రవక్తలు" అని చెప్పబడినది. వర్గీకరణలు, ఒకటి ధర్మశాస్త్రము, లేకా తొరా, రెండవ ప్రవక్తలు లేక నెబీమ్ (*N$^e$bi´im*); మరియు రచనలు లేక కెతూబిమ్ (*Kethubim*).

యెహోషువ, న్యాయాధిపతులు, సమూయేలు మరియు రాజులు ("తొలి ప్రవక్తలు") ఇశ్రాయేలీయులు నిర్గమము నుండి కానానులో ప్రవేశము వరకు వారి కథ ననుసరించి కాలనుక్రమ సంబంధం కలిగి ఉన్నవి. మొదటి ప్రవక్తలు ద్వితీయోపదేశకాండముతో తరచుగా సంబంధం కలిగియున్నవి, ఎందుకంటే, ఆ పుస్తకములో బోధింపబడిన కేంద్రీయ సూత్రములను అవి ఉదహరించినవి – అనగా, దేవుడు అవిధేయులను శిక్షించి విధేయులకు

ప్రతిఫలమిచ్చును.

ఇశ్రాయేలీయులు వాగ్దాన భూమిలోనికి ప్రవేశించక ముందు, దేవునికి విశ్వాస పాత్రంగా ఉంటే వచ్చే దీవెనలు, అవిశ్వాసంగా ఉంటే వచ్చే శాపాల జాబితా సమర్పించుట ద్వారా, మోషే మరియు పెద్దలు దేవునికి విధేయులుగా ఉండాలని వారిని నిర్దేశించారు (ద్వితీయోపదేశకాండము 27; 28 చూడుము). పాత నిబంధన అంతటా ఈ సూత్రం బోధింపబడుతూ ఉండగా, ద్వితీయోపదేశములో మాత్రమే కాక, ముఖ్యంగా దేవుని ప్రజల యొక్క "ప్రవచన చరిత్ర" ఈ పుస్తకములన్నిటలో ఏకముగా ఏర్పాటు చేయుట ఒక నిదర్శనం.

## వత్తి పలుకుట

1, 2 రాజులలో రాజుల చరిత్ర ముఖ్యంగా దావీదు తరువాత రాజుల చరిత్ర ఇవ్వబడినందున ఆ పేరు చక్కగా తగియున్నది. వారు మొదట చారిత్రిక వాస్తవముల యందు ఆసక్తి లేకయుండిరి. దానికంటే, ప్రతిరాజు నీతిమంతుడా లేక దుష్టుడా అనే దానియందు రచయిత ఎక్కువ సంబంధం కలిగియున్నాడు. "ప్రభువు దృష్టికి దుర్మార్గమైన దానిని అతడు జరిగించెను" అని ప్రతి రాజును గూర్చి మరల మరల చెప్పాడు. దుష్టక్రియలకు ప్రతిఫలం అసాధారణముగా తెలియజేయబడినది. ఈ విధముగా యూదా మరియు ఇశ్రాయేలీయుల రాజ్యముల తరువాత కాలపు నీతి లేక ఆత్మీయ చరిత్రను పుస్తకం వత్తి పలుకుతుంది.

## రచయిత మరియు కాలము

"పురాతన యూదా సాంప్రదాయం 1, 2 రాజుల గ్రంథకర్తగా యిర్మీయాను గుర్తించింది," కాని "పుస్తకాలు ప్రత్యక్షంగా వాటి గ్రంథకర్తకు సంబంధించిన సమాచారమును అందించలేదు.' '[2] కాబట్టి, గ్రంథకర్త పేరు తెలియబడకుండగనే ఉన్నది. మొదటి ప్రవక్తలకు చివరిగా, సుమారు క్రీ.పూ. 561లో నివసించిన ఒకరి ద్వారా రాజులు వ్రాయబడియుండ వచ్చును, ఇది బబులోను చెరనుండి యెహోయాకీము (2 రాజలు 25:27) విడుదల పొందిన తరువాత మరియు కొరేషు క్రీ.పూ. 539లో[3] యూదులు తమ దేశమునకు తిరిగివెళ్లుటకు అనుమతించు శాసనము ఇచ్చుటకు ముందు జరిగి యుండవచ్చును. గ్రంథకర్త తన రచనలలో పురాతన కాలపు ఆధారాల విశేషాలను ఉపయోగించాడు, అతను ప్రత్యేకంగా "సొలొమోను కార్యముల గ్రంథము" (1 రాజులు 11:41), "ఇశ్రాయేలువారి రాజుల యొక్క వృత్తాంతముల గ్రంథములు" (1 రాజులు 14:19), మరియు "యూదా రాజుల యొక్క వృత్తాంతముల గ్రంథము" (1 రాజులు 14:29)లను సూచించాడు.

## చారిత్రక సందర్భం

సౌలు, దావీదు మరియు సొలొమోను ద్వారా పరిపాలింపబడిన ఇశ్రాయేలీయుల ఐక్య రాజ్యము 120 సంవత్సరములు మాత్రమే నిలిచింది. మొదటి ఇద్దరి రాజుల చరిత్ర 1, 2 సమూయేలు గ్రంథలలో వివరించబడినది, కాని సొలొమోను కథ మాత్రం మొదటి రాజుల గ్రంథంలో చెప్పబడినది.

మొదటి రాజులు దావీదు పాలన చివరి అంకంతో మరియు సొలొమోను పరిపాలనకు

వచ్చుటతో ప్రారంభమవుతుంది. సొలొమోను పరిపాలన, తన జ్ఞానమును బట్టి, సంపదను బట్టి, ముఖ్యంగా దేవాలయ నిర్మాణమును బట్టి గుర్తించదగినది. అయితే, సొలొమోను రాజరికపు వృత్తాంతము, తన వివాహమాడిన అనేకమంది అన్య భార్యల వలన విగ్రహారాధనకు నడిపింపబడిన విచారపు గమనికతో ముగిస్తుంది. సొలొమోను అవిశ్వాసము వలన, దేవుడు అతని మరణానంతరం రాజ్యము విడివడుతుందనే శాసనాన్ని ఇచ్చాడు (1 రాజులు 11:11–13).

ఉత్తర గోత్రకర్తల నాయకులు పన్నులు తగ్గించాలని అడుగుటకు సొలొమోను వారసుడైన రెహబామును సమీపించుట ద్వారా ఆ ప్రవచనం యొక్క నెరవేర్పు జరిగింది. రెహోబాము తిరస్కరించుట వలన ఉత్తర గోత్రాల నాయకులు తిరుగుబాటు చేసి యరొబామును రాజుగా చేసుకొన్నారు (1 రాజులు 12). కాబట్టి రాజ్యము రెండుగా విభాగింపబడినది. దక్షిణ రాజ్యము ప్రాథమికముగా, యూదా గోత్రము, "యూదా రాజ్యముగా" తెలియబడినది, ఉత్తర రాజ్యము తిరుగుబాటు చేసిన పది గోత్రములు కలిగి ఇశ్రాయేలు రాజ్యముగా" పిలువబడినది.

ఈ రాజ్యముల యొక్క చరిత్ర 1, 2 రాజులలో వ్రాయబడినది. ఉత్తర రాజ్యము క్రీ.పూ. సుమారు 722లో అష్షూరు ద్వారా ఎలా నాశనం చేయబడినదో గ్రంథం చెబుతుంది. తరువాత దక్షిణ రాజ్యమైన యూదా మరొక 140 సంవత్సరములు పొడిగించబడినది. ఉత్తర రాజ్య పతనానంతర చారిత్రిక కాలము "యూదులు మాత్రమే" అనుకూలంగా పిలువబడినది, బబులోను వారు యూదాను జయించి దాని ప్రజలను చెరలోనికి, తీసుకొని పొయినప్పుడు అది అంతమయింది. యూదా పతనము, యెరూషలేము యొక్క నాశనము మరియు యూదులు దేశమునుండి వెళ్లగొట్టబడుటతో, బబులోను చెరనుండి యెహోయాకీను విడుదలకు సంబంధించి అదనపు గమనికతో, రెండవ రాజుల గ్రంథం ముగించబడినది.

ఈ చెర కాలములో, దానియేలు గ్రంథము యొక్క కథలు బబులోనులో వాటి కూర్పును కలిగి ఉన్నాయి, మరియు 70 సంవత్సరముల తరువాత యూదుల శేషము ఎలా తమ సొంత భూమికి తిరిగి వచ్చారో ఎజ్రా, నెహెమ్యా చెప్పారు.

## శైలి

విభాగింపబడిన రాజ్యముపై 1, 2 రాజ్యముపై ఇతర చారిత్రిక పుస్తకములకన్న అవి భిన్నమైనవిగా చేయు అనేక వైఖరులు కలిగి యున్నవి. 1, 2 దినవృత్తాంతములు కేవలం దక్షిణ రాజ్యమునకు సంబంధించి యుండగా, 1, 2 రాజులు ఒకదాని తరువాత ఒకటిగా రెండు రాజ్యాల చరిత్రను అందిస్తున్నాయి. వాస్తవానికి, దక్షిణ రాజ్యము కన్నా ఉత్తర రాజ్యమును గూర్చి చెప్పుటకు పరిగణింపబడినంత స్థలము ఉపయోగింపబడినది.

1, 2 రాజులు యొక్క గ్రంథము విభాగింపబడిన రాజ్యపు రాజులు మంచి వారా అని స్పష్టంగా చెప్పుట ద్వారా వారిపై తీర్పును విధిస్తుంది. ప్రతి పరిపాలన యొక్క సంగ్రహాము ఆ రాజుల రాజకీయ లేక సైనిక విజయాలపై కాక వారు దేవునికి విధేయులై యున్నారా లేదా అనే దానిపై ఆధారపడి ఉంది. ఈ వివరణ, ప్రతి రాజు యొక్క కథను చెప్పుటలో అనుసరించు ఒక పద్ధతి యొక్క భాగము. ఈ పద్ధతి, క్రింది ఇవ్వబడిన మూల భాగాలలో అన్ని కాని లేక కొన్నిగాని కలిసి ఉంటాయి (ఉదా. 1 రాజులు 15:1–8 చూడుము):

1. ఇంతకు ముందున్న రాజుతో అతనికున్న సంబంధం, మరియు అతని తల్లిదండ్రులు ఎవరు అను అవధిలో ఆ రాజు ఎవరై ఉంటాడు.
2. అతడు ఏ రాజ్యాన్ని పరిపాలించాడు.
3. అతనెప్పుడు రాజయ్యాడు, ఇతర రాజ్యము యొక్క రాజు పరిపాలనలో ఏ సంవత్సరం రాజయ్యాడు.
4. ఎంత కాలం అతను పరిపాలించాడు – అతని రాజ్యపాలనము.
5. అతని క్రియలు మంచివా చెడ్డవా.
6. అతని పరిపాలన యొక్క వివరాలు, సాధారణంగా అతని ఆత్మీయ తీర్పుకు సంబంధించి.
7. అతని పరిపాలనను గూర్చిన సమాచారమునకు ఆధారము.
8. అతని మరణ, సమాధులకు సంబంధించిన వివరాలు.
9. అతని వారసుడు లేక అతని తరువాత వచ్చినవాడు.

1, 2 సమూయేలు గ్రంథములలో కంటే 1, 2 రాజులలో ప్రవక్తల యొక్క కార్యములపై అధిక ఒత్తి పలుకుట జరిగినది. ఉత్తర రాజ్యపు కథతో ఉన్న సంబంధంలో, 1, 2 రాజులు ఏలియా, ఎలీషా కథలను కలిగి ఉన్నాయి. వాస్తవానికి, ఈ ప్రవక్తలిద్దరూ, 1 రాజులు 17 నుండి 2 రాజుల 13 వరకు ప్రబలమైన వ్యక్తులు (47 అధ్యాయాలలోని 19 అధ్యాయాలు వీరి గురించి ఉంది). ఈ పుస్తకాలలో దేవుడు కాక వేరే వ్యక్తులెవరైనా కథానాయకులుగా పిలువబడ్డారంటే వారు ప్రవక్తలే, రాజులు కాదు.

## సంక్షిప్త వర్ణన

ఈ రెండు పుస్తకాల యొక్క లోపలి విషయాల క్లుప్త సంక్షేపం ఇక్కడివ్వబడినది:

1. సొలొమోను పరిపాలన, దావీదు పాలన నుండి సొలొమోను పాలనకు మారుటతో కలిసి (1 రాజులు 1–11).
2. రెండంతలైన రాజ్యము (ఇశ్రాయేలులో సమరయ పతనం వరకు, 1 రాజులు 12–2 రాజులు 17).
3. “యూదులు మాత్రమే” అను కాలము (యెరూషలేము పతనం వరకు, 2 రాజులు 18–25).

## ఉద్దేశము

*ఈ రెండు గ్రంథములు యొక్క ప్రధాన ఉద్దేశం, దేవుని ప్రజల యొక్క రాజ్యములు ఎందుకు నాశనం చేయబడినవో వివరించుటకన్నట్లు కనిపిస్తుంది.* ముందటి ప్రవక్తలు (యెహోషువ/న్యాయాధిపతులు/సమూయేలు/రాజులు) దావీదు రోజులలో ఉచ్చ స్థితికి చేరిన ఇశ్రాయేలీయుల రాజ్యము యొక్క చరిత్రగా ఆలోచించవచ్చును విభజన లోనికి మరియు అవమానములోనికి వెళ్లిన రాజ్యము యొక్క వృత్తాంతము రాజులలో చెప్పబడినది. గతావలోకనంలో దృఢమైన పునాది లేకుండ ఉన్న సొలొమోను పరిపాలన యొక్క మహిమ కూడ కనిపిస్తుంది.

“ఈ దురవస్థ ఎలా సంభవించింది? మనం దేవుని ప్రజలము అబ్రాహాము, ఇశ్రాయేలు యొక్క సంతానము, దావీదు, సొలొమోను యొక్క మహిమగల రాజ్యపు వారసులం, ఈ సంవత్సరముల అన్నింటిలో దేవుడు మన తండ్రులతో చేసిన వాగ్దానములన్నిటిని పొందినవారము, మన రాజ్యము, మన దేవాలయము, మన పరిశుద్ధ పట్టణం ఎలా జయింపబడినవి మరియు ఎలా ధ్వంసము చేయబడినవి, దేవుడు ఎన్నుకొనిన మనం, చెరలోనికి ఎలా తీసుకొనిపోబడ్డాము” అని యూదులు ఆశ్చర్యపోయి ఉండవచ్చును. ఈ ప్రశ్నలకు జవాబిచ్చుటకు 1, 2 రాజుల పుస్తకములు వ్రాయబడినవి.

దేవునికి అవిధేయులవుట వలన ఈ రాజ్యములు పడిపోయినవని ఈ వృత్తాంతాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. *1, 2 రాజుల పుస్తకాలు అవిధేయత శిక్షావిధిని తెస్తుందని మరియు పాపం ఎప్పుడు వ్యతిరేక ఫలితాలను తెస్తుందని* బోధిస్తున్నాయి. రచయిత, విశ్వాసం దీవెనల ఫలితాన్ని ఇస్తుందని సూచిస్తున్నాడు, అయితే, ఈ పుస్తకాలలో, విధేయత యొక్క కొన్ని ఉదాహరణలు మరియు కొన్ని ఆశీర్వాదాలు సంభవించినట్లు సూచించబడినది.

*మానవ చరిత్ర దేవుని ఆధీనములో ఉన్నట్లు గ్రంథం వివరిస్తుంది.* తమ దేవుడైన యెహోవా,[4] ఎవరి భూమిలో అయితే యూదులు నివసిస్తున్నారో ఆ బబులోను దేవతలకన్నా తక్కువవాడని మొదటి చదువరులు ఒక వేళ ఆశ్చర్యపోయి ఉండవచ్చును. పురాతన టర్కి దేశపు సాంప్రదాయక జ్ఞానం, యుద్ధములో జయించిన దేశము యొక్క దేవతలపై విజయం సాధించినట్లు చెబుతుంది. ఈ ఉద్దేశానికి విరుద్ధంగా, ఇశ్రాయేలీయుల నాశనం ఒక సంఘటనో లేక యెహోవా కన్నా ఇతర దేశాల దేవతలు గొప్పవారని ఋజువు గాని లేదని 1, 2 రాజులు బోధిస్తున్నాయి. అంతకన్నా, దేవుడు ప్రపంచాధికారి మరియు ఇశ్రాయేలీయులకు ఏమి సంభవించిందో దానికి ఆయనే బాధ్యుడు మరియు తన ప్రజలను శిక్షించుటకు ఆయన ఇతర దేశములను ఉపయోగించుకొగల సమర్థుడు అని ఈ వృత్తాంతాలు బోధించాయి.

దీనితో పాటు, ఈ పుస్తకాలు క్రింది సత్యాలను ఉదహరిస్తున్నాయి లేక బోధిస్తున్నాయి: (1) *ఇశ్రాయేలీయుల చరిత్రలో ప్రవక్తలు ప్రాముఖ్యమైన పాత్రను పోషించారు.* ఏలీయా, ఎలీషా మరియు విశ్వాస పాత్రులైన దేవుని ప్రవక్తలు రాజుల విశ్వాస భ్రష్టత్వము నిమిత్తము వారికి ఎదురు నిలిచారు. (2) *తమను పరిపాలించుటకు రాజు కావాలన్న ప్రజల పట్టుతల వ్యతిరేక ఫలితాలనిచ్చింది* (1 సమూయేలు 8 చూడండి). దేవుడు వారికి రాజును అనుగ్రహించి, దాని ఫలితాన్ని గురించి వారిని హెచ్చరించాడు, వాటిలొ కొన్ని 1, 2 రాజులలో వివరించబడినవి. రాజులలో నీచులైనవారు భయంకరులు, మంచివారనబడిన రాజులలో కూడ కొన్ని దోషాలు ఉన్నాయి. (3) *వ్యక్తులు కూడ శక్తివంతమైన ప్రభావం కలిగి ఉంటారు.* యరొబాము స్థాపించిన విగ్రహారాధన, ఉత్తర రాజ్యపు నాశనము నిమిత్తము అతడు జీవించిన రెండువందల సంవత్సరముల తరువాత కూడ నిందింపబడుచుండగా, దేవునికి దావీదు సమర్పణ తరచుగా సూచించబడినది.

---

సూచనలు

[1]సెప్టుజెంటు హెబ్రీ గ్రీకులోనికి తర్జుమా చేయబడిన పాత నిబంధన గ్రంథము, అలెగ్జాండ్రియా సుమారు క్రీ.పూ. 250 నుండి 200 కాలంలో పూర్తి చేయబడినవి. [2]Bill T. Arnold and Bryan E. Beyer, *Encountering the Old Testament: A Christian Survey* (Grand Rapids, Mich.: Baker Books, 1999), 222. రాజుల గ్రంథకర్త యిర్మీయా

అని చేయబడిన చర్చ R. D. Patterson and Hermann J. Austel, “1, 2 Kings,” in *The Expositor’s Bible Commentary*, vol. 4, *1 Kings-Job* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1988), 5-6. [3]యిర్మీయా గ్రంథకర్తయని విశ్వసించుటకు రెండవ రాజులు చివరి కొన్ని వచనాలు యిర్మీయా 52:31–34 వచనాలవలె ఉన్నవనునది రుజువుగావుంది. [4]యావే (Yahweh) అనునది హెబ్రీలో దేవుని వ్యక్తిగత పేరుగా తర్జుమా చేయబడినది.